<u>ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మని రాష్ట్రపతి భారత్ పర్యటన (ఫిబ్రవరి 4-9, 2014)</u>

జనవరి 31, 2014

భారత రాష్ట్రపతి గౌ శ్రీ ప్రణబ్ ముఖర్జి ఆహ్వానము పై ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మని రాష్ట్రపతి గౌ. జోయాచిమ్ గౌక్క్ 4-9 ఫిబ్రవరి 2014 ల మధ్య భారత్ సందర్శించనున్నారు. రాష్ట్రపతి జోయాచిమ్ గౌక్క్ తో పాటు మంత్రులు, పార్లమెంట్ సభ్యులు మరియు బిజినెస్ లీడర్ల తో కూడిన ఉచ్ఛ స్థాయి బృందము వస్తున్నది.

రాష్ట్రపతి జోయాచిమ్ గౌక్క్ 4 ఫిబ్రవరి, 2014 సాయంత్రము ఢిల్లీకి రానున్నారు. 5 ఫిబ్రవరి, 2014 న రాష్ట్రపతి భవన్ లో ఆయన గార్డ్ ఆఫ్ హానర్ ను స్వీకరిస్తారు, ఆ పై ఆయన రాజ్ ఘాట్ సందర్శించి జాతి పితకు నివాళులు అర్పిస్తారు. జర్మని రాష్ట్రపతి భారత రాష్ట్రపతి గౌ. ప్రణబ్ ముఖర్జి ని, ప్రధాన మంత్రి డా. మన్మోహన్ సింగ్ ను కలుస్తారు. ఉప రాష్ట్రపతి, ప్రతిపక్ష నాయకుడు మరియు యూపీఏ చైర్ పర్సన్ జర్మని రాష్ట్రపతి ని వెళ్ళి కలుస్తారు.

జర్మని రాష్ట్రపతి 7-9 ఫిబ్రవరి, 2014 లలో కర్నాటక సందర్శించి పలు కార్యక్రమములతో పాటు కర్నాటక గవర్నర్ తో భేటీ అవుతారు.

భారత్ జర్మని ల మధ్య స్నేహ పూర్వక మరియు గట్టి సంబంధాలు వున్నవి. 2000 వ సంవత్సరము నుండి భారత్ మరియు జర్మని లు వ్యూహాత్మక భాగస్వాములు. 2011 లో ఇంటర్-గవెర్న మెంటల్ సంప్రదింపులు మొదలైనప్పటినుండి, ఎప్పటి కప్పుడు ప్రభుత్వాధిపతుల మధ్య జరుగుతున్న సంప్రదింపులతో వ్యూహాత్మక రంగములో

సహకారము, ఆర్ధిక మరియు వ్యాపార బంధములలో పెరుగుదల, విద్యా రంగములో, విజ్ఞాన మరియు సాంకేతిక రంగములో, సంస్కృతి మరియు ప్రజల మధ్య బంధములలో పెరిగిన సహకారములతో కూడుకొని ద్వైపాక్షిక సహకారము లో చెప్పుకోదగిన పురోగతి వుంది. యూరోప్ లో జర్మని ఇప్పటికీ భారత్ కు అతి పెద్ద వ్యాపార భాగస్వామి గా వుంది. అంతర్జాతీయ సంస్థలలో కూడా భారత్ మరియు జర్మని లు కలిసి కట్టుగా పని చేస్తున్నాయి.

న్యూ ఢిల్లీ

జనవరి 31, 2014